# పొలిటీషియన్ వంగడు

## 1

రాజకీయాలు రంగులు మారుతాయి అని ఒక ఆంగ్ల సామెత వున్నది, ఒకనాడు ఒకే పార్టీలో వున్న యిద్దరు పొలిటీషియన్లు విడిపోయి, బద్ధవైరులై, స్వంత పార్టీ పెట్టుకున్నారు, మరో పార్టీవేత్త సి యమ్ అయినాడని వాడిని గద్దె దింపాలని రంగు ఫిరాయించి చేతులు కలిపారు, సఫలీకృతులయాక ఒకరినొకరినొకరు ఓడించాలని ఆలోచిస్తారు, అట్టి వారిలో యెవరి మెదడు యెక్కువ పదునైనదో తేలాలి.

నేను రోమాన్సులో పడినప్పుడు, పొలిటీషియన్స్‌తో రోమాన్సు నడుపుతున్నావనుకోలేదు, ప్రేమకోసమై వలలో పడెనే పాపం పసికూనా అని నవ్వుతూ పాటపాడేవాడు బైరాగి.

రోమాంటిక్ పొలిటీషియన్ హాండ్సుకు మరియు స్నేహశీలి, అసలు ప్రేమకోసమెందుకు వెళ్ళానంటే అక్కర్లేని సంతానం కింద లెక్క నేను, అందరూ అసహ్యించుకునేవారు, గేలి చేసేవారు, కాని బాగా హెల్ప్ చేస్తానని తిండి యెర చూపేవారు.

చదువుకుందామని బళ్ళో చేరితే చుక్కెదురు, పుస్తకాలకీ జీతానికీ పెట్టుబడి పెట్టాల్సి వచ్చింది, తిరిగి తిరిగి కమీషనర్‌కి సర్టిఫికెట్ వుంచితే, "బి. సి" అంటే అని నవ్వు మొహంతో అడిగాడు.

బీదపిల్ల అని సార్! అన్నా నిలబడి
నీవు పిల్లవా? అన్నాడు నవ్వాపుకుంటూ
పోనీ పెద్దే అన్నా సరిపోతుంది సార్.

కమీషనరీమాటు నిజంగానే నవ్వుతూ సంతకం పెట్టి ధర ఖాస్తు యిచ్చేశాడు.

పుస్తకాలు అరువు తెచ్చుకోవాల్సి వచ్చింది, వాళ్ళకు నోట్సు రాసిపెట్టీ, లెక్కలు చేసిపెట్టీ టెక్స్టు యిమ్మన్నా గేలి చేసే యిచ్చేవారు, సహాధ్యాయులు నీకు తండ్రి లేడు, పెళ్ళి చేసేవారు లేరు, ఓ కొట్టుమీద పుస్తకాలు అద్దెకు యివ్వబడును అనే అక్షరాలు చదివి, రోజుకి రూపాయి అద్దె కట్టి టెక్స్టు అందుకుంటుండగా ఓ పొలిటీషియన్ కంటబడ్డా, రోమాన్సు యెట్ ఫస్ట్ సైట్ జరిగింది.

యవ్వనం తొలిమెట్టు యెక్కగానే యిల్లు జైలులాగా కనబడుతుంది, ప్రతిదానికీ వార్డెన్ అనుమతి పొందాలి, జైలు సూపరింటెండెంట్ కర్కోటకునిలాగా యెక్కడికి పోతున్నదీ కనుగొంటాడు.

కనక పొలిటీషియన్‌తో ఫ్లర్టు చేయటానికి సుముఖురాలినైనా, చాలా యాతిబాధలు తొలగిపోయినై, సినిమాలకు, కచేరీలకీ, ఫంక్షన్స్‌కీ, బీచీకీ, రెస్టారెంట్సుకు, డాన్సు ప్రోగ్రామ్‌కీ తీసికెళ్ళేవాడు, నేనే పార్టీ సభ్యురాల్ని కానుగదా ప్రమాదం లేదనుకున్నా.

రోమాన్సు వెలిగిస్తుండగా పొలిటీషియన్ పూర్వాశ్రమం కొద్ది కొద్దిగా తెలిసి రాసాగింది, తండ్రి సామ్యవాది అయితే తల్లి తీవ్రవాది, తండ్రికి మొదట్లో మంచి ప్రజాదరణ వున్నా, యెందుకనో ప్రజాభిమానం కోల్పోయినట్టు ముచ్చుం మూడు పార్లు యెన్నికల్లో ఓడిపోయాడు, ధరావతు గూడా దక్కలేదు.

ఓడిపోతున్న మగానిని పురుక్కింద జమకట్టి భార్యే తాను తన బలగంతో స్వంత పార్టీ పెట్టింది, దాని పేరు ఫైర్ క్రేకర్ పార్టీ, ఆమె ఆశ్రితులు, బంధువులూ, అనుయాయులూ దానిలో సభ్యులైనారు.

రొమాంటిక్ పొలిటీషియనూ మొదట తల్లి పార్టీలో సభ్యుడే, కాని ఫైర్ క్రేకర్స్ అతిగా పేలటం చూసి పార్టీలో చీలిక తప్పదు అనుకున్నాడు, పెద్ద పెద్ద పార్టీలే చీలికకు తల ఒగ్గితే, పొలిటీషియన్ తల్లి పార్టీ నుండి అసంతృప్తి పొందిన వాడిలాగా విడిబడి తన స్వంత పార్టీ పెట్టాడు, తల్లి ప్రభుత్వాన్ని కూలదోసి ఆమెను గద్దె దింపాలి, అందుకని నాతో రోమాన్స్ జరుపుతూ తన రోమాంటిక్ పార్టీని పటిష్ఠం చేస్తూ సభ్యుల సంఖ్య పెంచాడు.

నాకిదంతా అర్థం కాగానే, కానీ సార్ నేనే పార్టీలోనూ లేను, డబ్బు లేని పార్టీ అవుతుంది నాది, మీరు బలవంతమైన పార్టీతో తలపడుతున్నారు సార్, ఇద్దరం ఓడిపోతామేమో, ఈ పోటీ త్రికోణం లాగా ముగ్గురి మధ్య పోటీయేమో అన్నా.

నే చూస్తాగా అదంతా, మగవాడిని కానా? అని రాజకీయ వేత్త నవ్వినట్టే నవ్వాడు.

రోమాన్సు బట్టబయలు కాగానే తల్లి శత్రువులతో చేయి కలిపింది. చిన్ని చిన్ని ప్రాంతీయ పార్టీలతో పొత్తు పెట్టుకున్నాది.

నా ప్రభుత్వాన్ని కూలదోయాలని చూస్తున్నావు అని కొడుకుని మొహంమీదే దూషించింది, కొడుకు స్వంత పార్టీ

పెట్టుకున్నాడని యింకా తెలియరాలేదేమో, క్రమశిక్షణ అనే పేరుతో, పార్టీకి విరుద్ధంగా ప్రచారం చేస్తూ శత్రుపార్టీకి సాయ పడి గెలిపిస్తున్నాడని నేరం మోపి, తన పార్టీనించి కొడుకును బహిష్కరించింది.

పొలిటీషియన్ కొడుకు నవ్వలు ఒలకబోశాడు.

చూద్దాం, చూద్దాం, వేరుకుంపటి పెట్టుకునేవాళ్ళున్నారు నీ పార్టీలో, మా నాన్న తన మద్దతు లాగేశాడంటే నీ ప్రభు త్వం గోవిందా, ఆయనింకా వరవతి గలవాడూ, మంచి మనసు గలవాడూ గనక, చాటుగా నీకు మద్దతు యిస్తున్నాడు, బహి ష్కరించి నాకు మేలు చేశావు, వందనాలు అని నవ్వుతూ వెళ్ళి పోయాడు.

## 2

తన ఇన్‌ఫ్లుయన్సు వాడి నన్ను గ్రాడ్యుయేట్ని చేశాడు పొలిటీషియన్, వేరే పార్టీచే ఆకర్షింపబడుతానని, చంచాగిరీ అవే ఉద్యోగంలో యిరికించాడు, షరాబుగిరీ కావాలని అప్లై చేస్తే అది రాకుండా చూశాడు, మరి పాలిటిక్స్ అలాగే ఉంటాయి.

పరేవని పెట్టుకొస్తున్నా, పార్టీ కోసం చాల చేశానే, సభ్యుల సంఖ్య పెంచాను, నిజాయితీ గలదాన్ని నా ప్రోగ్రెస్ కార్డులో బాడ్ అని యెవరూ రాయలేదు, యేనాటికైనా మం త్రిని చేయడా అని ఆశతో, పార్టీ మానిపెస్టో గుర్తు చేసుకుంటూ, స్త్రీలకు రిజర్వేషన్, పార్లమెంటరీ మెంబరుగా వెళ్ళటం అలా కలగంటూ రోజులు దొర్లించా.

మా రోమాన్సు ముదిరింది, ధైర్యంచేసి ఓ శుభ ముహూర్తాన ఫాండర్ని కదిలించాను.

నాకు పార్టి సుప్రెమో ఛార్జ్ గిరీ పదవి యివ్వరూ. పార్టీకి ఫెయిత్‌ఫుల్‌గానే ఉన్నాను.

ఒళ్ళంతా కదిలించుకుంటూ, యేదో పేపర్ చదువుతున్నట్టు నటిస్తూ బెడ్‌మీదున్నాడు సుప్రెమో, వినపడనట్టూ, అర్థంగానట్టూ పేపర్ పేజీ తిప్పాడు, అదే సిసలైన పొలిటీషియన్ లక్షణం.

విసుగుజెందక, నిరాశపడక మళ్ళా మళ్ళా అడిగాను.

ఆ పదవి యివ్వగానే, నువ్వు కిచన్ కాబినెట్ యేర్పరచి అధికారమంతా హస్తగతం చేసుకుంటావు, పార్టీకి చెడ్డ పేరు తెస్తావు, కుడీ యెడమా పాటించవు, పార్టీకి చెడ్డపేరొచ్చి క్షీణదశ కొస్తుంది, సభ్యులు తగ్గిపోతారు అన్నాడు కాళ్ళాడిస్తూ.

దిగినకొద్దీ రాజకీయం లోతు తెలిసి రాసాగింది, తల్లి వల్ల లాభమున్నన్నాళ్ళూ ఆవిడ పార్టిలోనే వున్నా డీ రొమాంటిక్ పొలిటీషియన్, పరిపూర్ణంగా తన అధికారానికి లోబడి వుండా లని అంటున్నదని తెలియగానే చీలిపోయా డీ పొలిటీషియన్.

## 3

తండ్రికింకా పరపతి వున్నది గనక పార్టి సభ్యత్వం పెంచటానికీ, ఫండ్స్ సేకరించటానికి తండ్రితో పొత్తు పెట్టుకున్నాడు పొలిటీషియన్, అది నెరవేరింది.

తండ్రి వృద్ధుడై దివికేగాడు, పొలిటీషియన్ తన తండ్రి

బస్ట్ రాగితో చేయించి పబ్లిక్ పార్క్‌లో పెట్టించగలిగాడు, దేశ సేవ చేశాడని, స్వార్థమెరుగడనీ క్రింద వ్రాయించాడు.

నేను నా స్వంత పద్ధతుల్లో పేరూ ప్రఖ్యాతీ, పరపతీ, డబ్బు సంపాయిస్తున్నానని పొలిటీషియన్కి తెలిసింది, మొగ్గ లోనే తుంచేయాలని, మేజర్లు కాని సభ్యులకి ఆశలు రేపి లంచ మిచ్చాడు, అంటే వారి చదువులకి మదుపు పెట్టి, పాసు చేయించి చీలదీశాడు అలా వుంటాడు పొలిటీషియన్ మగడంటే,

ఓ రోజు సరసాలాడుతుండగా సమయం చూసి సరసాని కన్నా.

పవర్లో వుండగానే ఓ శాసన సభ్యుడికి పెళ్ళిచేసి గృహ స్తుని చేయరూ?

దేశానికి సరిహద్దు ప్రాంతంలో శత్రుమూక రహస్యంగా జొరబడుతుంటే చూస్తూ నించున్న బి యస్ యఫ్ సైనికుని చూసినట్టు చూశాడు పొలిటీషియన్.

ఈ రోజుల్లో గూండాలతోనూ, గూన్స్‌తోనూ చెలిమి చేస్తే లాభదాయకం, వాళ్ళు అవసరానికి అదుకుంటారు, తక్కిన వాళ్ళా! అయ్యో! పెళ్ళిచేసిన మర్నాటినించే బాంధవ్యం పుర స్కరించుకుని, విదేశయానం, విదేశాలలో ఉద్యోగం చూసి పెట్టటం, అక్కడే యేదైనా బిజినెస్ పెట్టించటం, పై చదువులు ఉపకార వేతనాలు సప్లై చేయటం వంటివి చేసిపెట్టమని వత్తిడి తెస్తారు, చేయి తడి చేయాల్సి వుంటుందనీ, పోనీ యేదైనా పనిచేసిపెట్టి పెద్ద లాభం చూపిద్దామనీ ఉండదు, తెలియనట్టు నాటకమాడుతారు అని నోరెత్తకుండా చేశాడు పొలిటీషియన్.

మీరు సూచించే బారోషి జీవితం నే గడవలేనండీ: మొహం మొత్తిపోతున్నది, మనం వేరే పార్టీ పెట్టుకుందామని చాలామంది స్త్రీలు నన్ను ప్రోత్సహిస్తున్నారు బెదిరిద్దామనే అన్నా, పదవీ యివ్వడు అధికారమూ యివ్వడు అని తేలి పోయింది.

వింత మనిషిని చూసినట్టు చూశాడు.

ఫండ్సుండాలి, సభ్యులు దండిగా చేరాలి గుర్తుంచుకో. యేదీ మా అమ్మ మా నాన్నతో విడిబడి పార్టీ పెట్టుకుని సుపెరి మోను అన్నదా, ఇప్పుడామె పార్టీ వెలవెలపోతూ గడ్డు సమ స్యల్ని యెదుర్కొంటున్నది డిసిడెంట్సు సంఖ్య పెద్దదైంది అని వార్నింగ్ యిచ్చాడు పొలిటీషియన్.

మరీ అసంతృప్తి కలుగుతుందేమో నన్నట్టు సోషల్ వర్కర్ పోర్టు ఫోలియో, అంగవికలురకు అవకాశాలు, ప్రోత్సాహమిచ్చి కొత్త అంగాలు పెట్టుకోటానికి సహాయపడ టం, మెంటల్లీ రిటార్డెడ్ పీపుల్‌కి కొత్త పద్ధతులమీద ట్రీట్‌మెం టిచ్చి వారి జీవితాలలో జ్యోతిని వెలిగించటం పోర్టు ఫోలియో ఇచ్చాడు పొలిటీషియన్ మగడు.

నా డ్యూటీ యేమిటంటే, యిళ్ళ వెంబడి తిరుగుతూ, వూళ్ళ వెంబడి తిరుగుతూ యీయన సూచించినవారిని దర్శిస్తు సంపతీ చూపుతూ, వాడు వాయించే డబ్బాచప్పుడు కఠోరంగా వున్నా వింటూ రుచిగా వంటచేసి పెట్టి, హ్యూమరస్ వేలో కన్ వర్స్ చేసి వారికి ఉత్సాహం పుట్టేట్టు చేయటం.

యెంతైనా ఆడదాన్ని గదా, మోసగించాడే యిదేం పోర్టు పోలియో! అనుకుని, పొలిటీషియన్ తల్లిగారితో పొత్తు పెట్టుకుందామా, ఆవిడ సాయంతో వీడిని టాపుల్ చేద్దామా అని ఆలోచించా, తీరా ఆవిడ మానిఫెస్టో తెలిసేప్పటికి ఆ ఆలోచన విరమించుకున్నా, ఆవిడ మానిఫెస్టో యేమనగా, హరిమీద గిరిపడ్డా లొంగకు, తాబట్టిన కుందేటికి మూడే కాళ్ళను.

కొంతమంది స్త్రీ శాసనసభ్యులు వార్తలు తెచ్చారు.

నీ పొలిటీషియన్ మగడు నిన్నింకా అణిచి వుంచటానికి, మధ్య మధ్య తల్లితో చేయి కలుపుతున్నాడు, ఆవిడ నిన్నింకా పవర్‌లేని ఫోర్టుఫోలియో యివ్వమని సూచించింది, కేరాప్టర్ హోమ్ అనే స్మాల్ స్కేల్ యిండస్ట్రీ మీద డైరెక్టరుగా వుంచితే పేరు గొప్ప వూరు దిబ్బలాగా ఉంటుందిట, అదీ వీలు కాకపోతే మన దేశీయులలో గొప్పవారి చరిత్రలు పంక్షిప్తంగా బొమ్మలతో సహా వేసే ఆర్చిల్స్ డైరెక్టరుగా వేయుచ్చు నిన్ను, అప్పుడు తానూ, తన తల్లీ, తండ్రీ అంతా చరిత్రలో కెక్కుతారు అని చెప్పి నవ్వి వెళ్ళిపోయారు.

మరో డిసిడెంటు వచ్చి పని కట్టుకుని చెప్పి వెళ్ళాడు.

నీ ముద్దుల పొలిటీషియన్ తన సంపాదనంతా ట్రిస్టీల చేతుల్లో ఉంచేశాడు, ఆ డబ్బు నీ చేతికందాలంటే నాలుక పికోక్కవాలి నువ్వు.

—0—

దాంతో హతాశురాలనైనా.

కష్ట సమయం రాగానే కన్నతల్లి గుర్తు వస్తుంది ఆదీ తమాషా, ఆవిడతో పొత్తు పెట్టుకుందామా, వీడినీ, వీడి ప్రభుత్వాన్నీ టాపుల్ చేసేందుకు మంచి సలహాలిస్తుంది, ఆవిడ చార చక్షువు, రాజధానిలోనే ఉంటుంది, పదవుల్లో ఉన్న వారితో, పదవిలో ఉన్న వారితో, పవర్లో ఉన్నవారితోనే డోస్తీ రంగు ఫిరాయించటంలో ముందడుగు వేస్తుంది, యేం నామర్దా లేదు, కుక్కమూతి చివరలు సాగదీసి నాలుక బైట పెట్టి సాలోచనగా చూస్తున్నట్టు చూస్తుంది.

అని యోచన చేస్తుండగా మరోటి గుర్తు వచ్చింది, మా అమ్మ రాజకీయ అరంగేట్రం చేశాకే నేనీ పొలిటీషియన్‌కి అందానని అర్థమైంది, ఇంకా తెలిసినదేమనగా మరో మెంబర్ని పాలిటిక్స్‌లోకి దింపి ముగ్గువేసి యీ పొలిటీషియన్ని ఆ ముగ్గులోకి లాగుదామని ట్రై చేస్తుండగా యీ పొలిటీషియన్ గ్రహించి యెత్తుకు పై యెత్తువేసి చిత్తుగా ఓడించి ఆమె సభ్యురాల్ని డిసిడెంటుగా మార్చాడు.

బతికుంటే బలుసాకు తినచ్చు.

జీవన్ భద్రాణి పశ్యతి.

యెప్పుడో సీ యమ్‌ని కాకపోతానా అనే ఆశతో వున్నా.

కథా నిలయం
5240
శ్రీకాకుళం

— () —